ఉద్యమ కెరటం



## పెసరికుంటలో మెడికల్ క్యాంపు



**ఉద్యమ కెరటం, దహెగాం:** దహెగాం మండలంలోని పెసరికుంట గ్రామంలో బుధవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. మంచి ఆహారం తీసుకోవాలని, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఎస్ అర్ పద్మ, ఎంఎల్ హెచ్ పి టీ పద్మ, ఏఎన్ఎం బి జ్యోతి, ఆశ కార్యకర్త అర్ రజిత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు టీకాలు తప్పనిసరి



**ఉద్యమ కెరటం, బెజ్జూర్:** మండల కేంద్రంలోని ఆదర్శ అంగన్వాడీ గోల్కొండలో బుధవారం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఈఓ వెంకన్న హాజరై మాట్లాడారు. అప్పుడే పుట్టిన పాప నుంచి 5 సంవత్సరాల వరకు ప్రతి చిన్నారికి వ్యాక్సినేషన్ తప్పనిసరిగా అందించాలని తెలిపారు. పిల్లలకు సరైన సమయంలో టీకాలు అందించాలని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. చిన్న పిల్లలకు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపీలకు చూపించవద్దని తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న చిన్నపిల్లలను కచ్చితంగా ప్రభుత్వ, పేరుపొందిన పిల్లల వైద్య నిపుణుల వద్ద చూపించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా వేడి పదార్థాలను తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో మురుగు నీరు నిలువ ఉండకుండా, దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ ఆరోగ్య సమస్య వచ్చినా ఆశా కార్యకర్తకు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సుస్మిత, మేఘన అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలు ఉన్నారు.


## అంబేద్కర్ ఔన్నత్యాన్ని భావితరాలకు చాటి చెప్పాలి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాసరి రమేష్



**ఉద్యమ కెరటం, భీంపూర్:** భీపూర్ మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాసరి రమేష్ తనవంతుగా రూ. 5వేలు విరాళం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చరిత్ర భావితరాలకు తెలియజేయాలంటే ప్రతి గ్రామంలో విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. విగ్రహ ఆవిష్కరణ అనే గొప్ప ఉద్దేశంతో ముందుకు వెళ్తున్న వారికి మండల వాసూలు, నాయకులు, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలన్నారు. మనం స్వతంత్ర భారత దేశంలో స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే దానికి బాబా సాహెబ్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** పంట సాగు తోపాటు ప్రైవేటుగా చేసుకున్న అప్పులు ఏలా తీర్చాలో మనస్థాపం చెంది కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కుమారి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుమారి గ్రామానికి చెందిన పోతగంటి లస్మన్న అనే కౌలు రైతు తనకున్న సగం ఎకరం పొలం తోపాటు నాలుగు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని అప్పులు చేసి సాగు చేశాడు. అయితే గత వారం రోజోలుగా కురుస్తున్న భారీ వర్షాలకు సాగు చేసిన పంట కడెం వాగు వరద నీటితో కొట్టుకపోయింది. దాంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో అని మనస్థాపం చెంది మంగళవారం రాత్రి సమయంలో ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న ఎస్సై ఇమ్రాన్ సంఘటన స్థలాని చేరుకొని విచారణ చేపట్టారు. అనంతరం మృతుడి భార్య పోతగంటి సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

**ఉద్యమ కెరటం, కౌటాల:** రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకం స్మామ్ కింద సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను అందించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వ్యవసాయ అధికారిని ప్రేమలత బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్స్ స్ప్రేయర్, రోటవేటర్లు, పవర్ విడర్ కల్టివేటర్ బండ్ ఫార్మర్ మంజూరయ్యాయని తెలిపారు. 50శాతం సబ్సిడీపై ఈ పనిముట్లు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల రైతులు కౌటాల రైతు వేదికలో సంప్రదించాలని కోరారు.

# ఈ మంత్రికి ఎంత ధైర్యం!

- ఇప్పటి వరకు ఎవరూ చేయని సాహసం
- సిగ్నల్స్, భద్రతా లేని సమస్యాత్మక ప్రాంతం
- అధికారులు వారించినా గిరిజన విద్యార్థులతో కలిసి రాత్రి వసతి గృహంలో బస
- ఇలా ఓ మంత్రి చేయడం జిల్లా చరిత్రలో ఇదే మొదటి సారి
- మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు బసపై గిరిజనుల్లో ఆనందం





**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్‌ప్రతినిధి:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మార్లవాయి గ్రామం.. ఎటు చూసినా దట్టమైన అరణ్యం.. సమస్యాత్మక ప్రాంతం.. సరైన రవాణా ఉండదు. సెల్‌ఫోన్‌సిగ్నల్‌రాదు.. ఈ ప్రాంతానికి రావడానికి అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ వెనుకడుగే వేస్తారు.. అలాంటి మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న గిరిజన సంక్షేమ వసతి గృహంలో ఉమ్మడి ఆదిలాబాద్‌జిల్లా ఇన్‌చార్జి జూపల్లి కృష్ణారావు మంగళవారం రాత్రి బస చేసేందుకు సిద్ధమయ్యారు. వసతి గృహం విద్యార్థులతో కలిసి నిద్ర చేసేందుకు ప్లాన్ వేశారు. సర్.. సెక్యూరిటీ ప్రాబ్లం వస్తుంది.. వద్దని అధికారులు వారించారు. అయినా, మంత్రి వెనుకడుగు వేయలేదు. ఈ రాత్రి పిల్లలతో కలిసి బస చేస్తానని నిర్ణయించుకున్నారు. ఆ మేరకే మంగళవారం రాత్రి నుంచి ఉదయం వరకు మార్లవాయి ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహంలో గడిపారు. పిల్లలతో ముచ్చటించారు. వారి అనుభవాలను తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. మీకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఉదయం మంత్రి వసతి గృహం నుంచి వెళ్లిపోయారు. కాగా, ఓ వైపు మంత్రి రాత్రి బస చేయగా, అధికారయంత్రం కంటిపై కునుకు లేకుండా పోయింది. అయితే, ఓ మంత్రి ఇలా బస చేయడం.. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం ఉమ్మడి ఆదిలాబాద్‌జిల్లా చరిత్రలో మొదటి సారి కాగా, మంత్రి నిర్ణయంపై గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాంతంలో ఓ మంత్రి నిద్ర చేయడం సాహసోపేత నిర్ణయమేనని చెప్పుకుంటున్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి అతి పిన్న వయసులో ప్రధాన మంత్రిగా సేవలందించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. సాంకేతిక టెక్నాలజీ విప్లవం ద్వారా భారత దేశాన్ని ఐటీ, టెలికాం అంతరిక్ష పరిశోధన రంగాల్లో ప్రపంచంలో నేడు భారత దేశాన్ని అగ్రగామిగా నిలిచేందుకు కృషి చేసిన మాజీ ప్రధాని సేవలు మరువలేనివని అన్నారు. ఆయన పాలనలో పేదరిక నిర్మూలనకు ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చారని అన్నారు. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడని, యువతకు స్ఫూర్తి ప్రధాత రాజీవ్ గాంధీ అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో యువత పయనించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ కోఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షులు మర్సుకోల గౌతమ్, మాజీ కౌన్సిలర్ ముర్తుజ, మాజీ టౌన్ అధ్యక్షులు వసీం, సీనియర్ నాయకులు షేక్ అలీమ్, కొరటి ప్రభాకర్, ఎండీ అఫ్సర్, ముత్యాల మహేందర్, ప్రజ్ఞషిల్, షేక్ రహీమ్, అఫ్సర్ ఖాన్, మన్సూర్ రెండ్ల రాజన్న, దినేష్ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని జన్మదిన వేడుకలు

**ఉద్యమ కెరటం, తాండూర్:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఈసా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను, అభివృద్ధి పథకాలను, టెక్నాలజీని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మాజీ జెడ్పీటీసీ సాలిగామ బానయ్య, తాండూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్టెం విష్ణు కళ్యాణ్, నాయకులు మసాడి తిరుపతి, మాసా వెంకటస్వామి, సింగారావు శ్రీధర్, దాగం పాపయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఉపకరణాలకు దరఖాస్తు చేసుకోండి



**ఉద్యమ కెరటం, బెజ్జూర్:** వ్యవసాయ ఉపకరణాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. మండలంలోని రైతు వేదికలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు SMAM పథకంలో మంజూరైన వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం బెజ్జూర్ మండలానికి బ్యాటరీ స్ప్రేయర్లు-177, పవర్ స్ప్రేయర్లు-31, రోటవేటర్- 12, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్- 2, కల్టివేటర్- 13, పవర్ వీడర్- 1, బ్రష్ కట్టర్- 2, పవర్ టిల్లర్- 2 మంజూరయ్యాయని తెలిపారు. మరిన్ని వివరాలకు క్లస్టర్ ఏఈఓ మీనా, మారుతి, శ్రీధర్ లను సంప్రదించాలని అన్నారు.

## రోడ్లు, వంతెనలు లేక ప్రజల ఇబ్బందులు

### జిల్లా ఇంచార్జ్ మంత్రి కి వినతి

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్:** కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా రోడ్లు, వంతెన సౌకర్యాలు లేక మారుమూల ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వర్షాల కారణంగా ఒర్రెలు, వాగులు ఉప్పొంగడంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని సీపీఎం పార్టీ నాయకులు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రానికి వచ్చిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో గర్భిణీలు వైద్యం కోసం రావాలంటే ఇబ్బంది పడాల్సిందేనని, జిల్లాలో రోడ్లు సరిగ్గా లేవని, వంతెనలు లేవని, వీటి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి రోడ్లు, వంతెనలు నిర్మించాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో అకాల వర్షాల కారణంగా రైతులకు పంట నష్టం జరిగిందని, వర్షాలకు నష్టపోయిన పంటకు ఎకరాకు రూ. 50 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్, ముంజం ఆనంద్ కుమార్, గొడిసెల కార్తీక్, గోడం టీకానంద్ తదితరులు పాల్గొన్నారు.



# పనులపై పర్యవేక్షణ లేదా!



- నాసిరకం పనులు చేస్తే మీరు ఎలా క్యూసీ ఇస్తారు..!
- ఇటీవల చేపట్టిన పనులు ఎలా డ్యామేజ్ అవుతాయి
- డిజైన్ లోపమా.. అధికారుల నిర్లక్ష్యంమా..!
- వరద నష్టాల నివారణకు చర్యలు తీసుకుంటాం...
- వరద సమీక్ష సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇటీవల చేపట్టిన ఆర్అండ్బి పనులు ఇంత తొందరగా ఎలా డ్యామేజ్ అయ్యాయని ఆర్ అండ్ బి అధికారులను జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. బుధవారం జిల్లా ఇన్చార్జి మంత్రి జిల్లాలో పర్యటించిన నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పి కాంతిలాల్ సుభాష్, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, కాగజ్ నగర్ అటవీ డివిజన్ అధికారి సుశాంత్, జి సిసి చైర్మన్ కొట్నాక తిరుపతి లతో కలిసి జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో వరదల వల్ల జరిగిన నష్టాల నివారణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ ఇటీవల ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 23 పనులు ఎందుకింత డ్యామేజ్ అయ్యాయని ఆర్ అండ్ బి శాఖ ఈ ఈ ప్రశ్నించగా జిల్లాలో విస్తరంగా కురిసిన వర్షంలతో 8 పనులు మాత్రమే డ్యామేజ్ అయ్యాయని , అందులో బెజ్జూర్ నుండి గూడెం వరకు చేపట్టిన రోడ్డుకు పంచాయతీ శాఖ అధికారులు రిటర్నింగ్ వాళ్ళు నిర్మించడంతోనే వరద నీరు ఉధృతి ఎక్కువ అవ్వడంతో డ్యామేజ్ అయిందని సమాధానం ఇచ్చారు. పనులు చేపట్టిన వెంటనే క్యూ సి ఎలా ఇచ్చారు అని , డిజైన్ లోపంమా , లేక అధికారుల నిర్లక్ష్యంమా అని ఆర్ అండ్ బి అధికారులను మందలించారు. పనులు చేపట్టే ముందు చేసిన అగ్రిమెంటు చూసి పనులకు మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా ఏర్పడిన వరద నష్టాల నివారణపై అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదైనందున వాగులు, ఒర్రెలు, నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహించడంతో లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాలు జలమయం అయ్యాయని, పంచాయితీ రాజ్, రోడ్లు భవనాల శాఖల పరిధిలోని రహదారులు, కల్వర్టులు, వంతెనలు, లో లెవెల్ వంతెనల వద్ద అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడం కారణంగా ప్రజానీకానికి కొంత ఇబ్బంది జరిగిందని తెలిపారు. వర్షాల వల్ల జిల్లాలో దాదాపుగా ప్రాథమిక అంచనా ప్రకారం 6 వేల 503 ఎకరాల పత్తి, వరి, ఇతర పంటలకు నష్టం జరిగిందని, సుమారు 3 వేల 100 మంది రైతులు పంటలను నష్టపోయారని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరిగిన పంట నష్టం, రైతుల వివరాలు నమోదు చేసి పూర్తిస్థాయిలో నివేదిక సమర్పించాలని, సర్వే ప్రక్రియలు ఎలాంటి పొరపాటు జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో పశు నష్టం, మేకలు, గొర్రెలు చనిపోవడం జరిగిందని, పశు వైద్యాధికారులు వాటి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని, నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని రహదారులు కొంతమేర ధ్వంసం కావడం, అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోయిన చోట త్వరగా మరమ్మత్తులు చేపట్టి రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లు, గోడల వివరాలను అందించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి వరద ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజులుగా కురిసిన భారీ వర్షం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పంట నష్టం, రహదారులు, వంతెనలు, కల్వర్టుల మరమ్మత్తుల కొరకు అంచనాలు రూపొందించి త్వరగా మరమ్మత్తులు చేపడతామని తెలిపారు. వరద పరిస్థితులలో లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని, ప్రజల తక్షణ సహాయం కోసం జిల్లా కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉ ఒడడం జరిగిందని తెలిపారు. అంతకు ముందు ఆసిఫాబాద్ మండలం రాజురా గ్రామానికి వెళ్లే రహదారిలో లెవెల్ వంతెనను మంత్రి పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని కొమురం భీం విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆసిఫాబాద్ మండలం మాలన్ గొంది గ్రామానికి చెందిన సిడాం గంగు కు చెందిన మేకలు వర్షాల కారణంగా మృత్యువాత పడటంతో 1 లక్ష 50 వేల రూపాయల పరిహారం ప్రొసీడింగును బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, పంచాయితీ రాజ్ ఈ ఈ కృష్ణ, రోడ్లు భవనాల శాఖ ఈ ఈ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో అధికారులు పనిచేయాలి : ఎమ్మెల్సీ దండే విఠల్



జిల్లాలో భారీ వర్షాల వల్ల రైతులు, లోతట్టు ప్రాంతాల ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దహేగాం రహదారి సమస్య కోసం పంచాయతీరాజ్ శాఖ అధికారులకు చెప్పిన కనీసం తాత్కాలిక సమస్య పరిష్కరించలేదు. భారతదేశంలోనే వెనుకబడిన జిల్లాల్లో మూడవ స్థానంలో ఆసిఫాబాద్ జిల్లా ఉంది. సిర్పూర్ నియోజకవర్గం లో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజానీకం చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు . జిల్లాలోని సిర్పూర్– టి లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో అక్కడి విద్యార్థులను ఇతర గురుకుల పాఠశాలలకు తరలించడం ద్వారా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. సిర్పూర్ నియోజకవర్గం లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 5వేల ఎకరాల పంట నష్టం జరిగింది. సిర్పూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అటవీ శాఖ అడ్డు పడుతున్నారు. ఇండ్ల నిర్మాణాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలి.

## మారుమూల గ్రామాలలో వంతెనలు నిర్మించాలి: ఎమ్మెల్యే కోవ లక్ష్మి



ఆసిఫాబాద్ నియోజకవర్గంలో మారుమూల గ్రామాలకు వెళ్లేందుకు సరియైన రోడ్లు , వంతెనలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గంలో లక్మాపూర్, గుండి, అనార్పల్లి తో పాటు పలు వంతెనలు అసంపూర్తిగా ఉండడంతో తండాల, గిరిజన గుడాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసంపూర్తిగా ఉన్న వంతెనలు కోసం ప్రత్యేక నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేయాలి. కొమురం భీం ప్రాజెక్టు కెనాల్ కు పగుళు రావడంతో ప్రమాదకరంగా ఉంది వెంటనే ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి. లోతట్టు ప్రాంతాల ప్రజల ఇండ్లలోకి నీరు చేరి నష్టపోయారని, రైతుల పంటలు తీవ్రంగా నష్టపోయాయి సరియైన సర్వే చేయించి నష్టపోయిన వారికి నష్టపరిహారం అందించాలి.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన సమక్షంలో తేజాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ యువ నాయకులు శ్రీనివాస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీలో కార్యకర్తలకు పట్టించుకొనే నాయకుడే లేడని, ఎన్నికల్లో తప్పా వారు ఎప్పుడూ కనిపించరని పేర్కొన్నారు. బీజేపీతో ఒరిగేదేమి లేదని, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. అనంతరం గజేందర్ మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉండడంతో పాటు వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఖచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ఎండి సద్దాం, ఆత్మ డైరెక్టర్ సింగారపు స్వామి, రాజేశ్వర్, మౌలానా, అజీమ్, రాంరెడ్డి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఫలించిన కాంగ్రెస్ నాయకుల శ్రమ

**ఉద్యమ కెరటం, సిరికొండ:** సిరికొండ మండలంలోని పాలవాగు గ్రామానికి ప్రభుత్వ పాఠశాల గుర్తింపు కోసం గతంలో కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పీటీసీ కుమ్రం చంద్రకళ రఘురాం, రిమ్మ మాజీ సర్పంచ్ అనిల్, సిరికొండ కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, మాజీ అధ్యక్షులు కంచే లక్ష్మణ్, కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి గతంలో వినతి పత్రం అందజేశారు. దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి యూడైస్ కోడ్ 36014102423 కల్పించి, ప్రధానోపాధ్యాయులు రాథోడ్ మెర్సింగ్ ను నియమించారు.

## జీపీ భవనానికి స్థలం కేటాయించాలి



**ఉద్యమ కెరటం, దహెగాం:** దహెగాం మండలంలోని పెసరికుంట గ్రామ పంచాయతీకి సొంత భవనం లేక గత 6 సంవత్సరాలుగా అద్దె భావనంలో కొనసాగుతుంది. గ్రామ పంచాయతీ కార్యాలయానికి భవనం మంజూరైంది. భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని తహశీల్దార్ కార్యాలయంలోని నాయబ్ తహశీల్దార్ గణేష్ కు పెసరికుంట గ్రామసుతలు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సదాశివ్, కామెర శంకర్, మాస్ శంకర్ స్వామి, సతీష్, రాజ్ కుమార్, సురేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం అక్షాస్యత సాధించాలి




**ఉద్యమ కెరటం, గుడిహత్నూర్:** వంద శాతం అక్షాస్యత సాధించాలని మండల విద్యాధికారి ఆర్ ఉదయ్ రావు అన్నారు. నూతన విద్య విధానం ఎన్ఈపీ -2020లో భాగంగా గుడిహత్నూర్ మండల కేంద్రం పీఎంశ్రీ మన్నూర్ పాఠశాలలో బుధవారం ఉల్లాస్ టాస్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వంద శాతం అక్షరాశ్యత సాధించడానికి ప్రతి ఒక్క విద్యావంతుడు తమవంతు సహకారం అందించాలని తెలిపారు. ఎప్పుడైతే అక్షర జ్ఞానం ప్రతిఒక్కరికీ అందుతుందో, అప్పుడే నవ సమాజం స్థాపించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాలు సంతోష్ కుమార్, రిసోర్స్ పర్సన్ ముజాహిద్దీన్, సెర్ప్ తరుపున సోగాల యాదవ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , సెర్ప్ వీఓలు పాల్గొన్నారు.

## ప్రతి వయోజనుడికి విద్యనందించాలి



**ఉద్యమ కెరటం, బెజ్జూర్:** ప్రతి వయోజనుడికి విద్యను అందించాలని మండల విద్యాధికారి సునీత అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ బాలుర పాఠశాలలో బుధవారం నవభారత్ సాక్షరత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని నిరక్షరాస్య వయోజనులందరికీ విద్యను అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఇందిరా క్రాంతి పతం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గ్రామ సంఘాల సామాజిక కార్యకర్తలు, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శిక్షణ పొందిన వారు గ్రామస్థాయిలో వాలంటీర్లను ఏర్పాటు చేసి నిరక్షరాస్యులైన వయోజనులందరికీ చదవడం, రాయడం అర్థం చేసుకునే విధంగా నేర్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీంతో మండలం అక్షరాస్యత వృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా వయోజన విద్యతో పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓఏలు, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీఓ 49 రద్దు చేయాలని బీజేపీ దీక్ష



**ఉద్యమ కెరటం, సిర్పూర్(టి):** పోడు భూముల కోసం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట మండల బీజేపీ కార్యకర్తలు బుధవారం దీక్ష చేపట్టారు. జీఓ 49 రద్దు పై డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షురాలు చనకపురి లావణ్య, పాల్వాయి సుధాకర్ రావు, నీరటి రేఖ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెట్టి నానయ్య, నేరెళ్ల అశోక్, ఎలుములే శంకర్, కిర్మర శ్యామ్ రావు, శ్రీనివాస్ గౌడ్, బాలాజీ, సాయి, ప్రశాంత్, బండ రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

